# 2016-2017 శ్రీ దుర్ముఖి నామ సంవత్సర వృషభ రాశి రాశి ఫలితాలు



**ఆదాయం:11 రాజపూజ్యం : 04 వ్యయం :14 అవమానం : 07**

మీ జన్మనక్షత్రం కృత్తిక 2,3,4 పా॥ రోహిణి 1,2,3,4 పా॥మృగశిర 1,2వ పా॥లలో ఒకటి అయిన మీది వృషభరాశి

మీ పేరులోని మొదటి అక్షరం “ఈ,ఊ,ఏ,ఓ,వా,వీ,వు,వె” అను అక్షరములలో ఒకటి అయినచో మీది వృషభరాశి

వృషభరాశి వారికి గురువు సంవత్సర ఆరంభం నుండి 11-8-2016 వరకూ స్వల్ప యోగమును కలిగించును. విద్యా సంబంధ విషయాలలో, భూ సంబంధ, గృహ సంబంధ, వాహన సంబంధ విషయాలలో మంచి ఫలితములు కలుగ చేయును. 11-8-2016 తదుపరి బాగుగా యోగించును. సంతానం కొరకు ప్రయత్నించు దంపతుల కోరికలను నెరవేర్చును. మొత్తం మీద ఈ సంవత్సరం అంతయూ గురువు అనుకూలమైన ఫలితాలను కలిగించును.

సంవత్సర ప్రారంభం నుండి 26-1-2017 వరకూ శని కుటుంబ కలహములు కలిగించును. బంధువర్గం వలన కష్టములు కలుగచేయువాడు అగును. కానీ చక్కటి ఆదాయం లభించును. 26-1-2017 తదుపరి సంవత్సరాంతం వరకూ మిక్కిలి వ్యయమును కలుగచేయును. కుటుంబ పోషణా భారము పెరుగును.

ఈ సంవత్సరం అంతయూ రాహువు వలన మాతృవర్గీయులకు మంచిది కాదు. స్థిరాస్థి వ్యయమును ఏర్పరచును. శరీర సౌఖ్యము తక్కువ చేయును. కేతువు తీర్థయాత్రా ఫలితమును కలుగజేయును.

**దోషములు - శాంతులు :**

⇨ కుటుంబ సమస్యలు, కళత్ర విషయాలలో అశాంతి ఎదుర్కొనువారు శనికి జపములు జరిపించుకొనవలెను.

**1. చైత్రమాసం : (8 ఏప్రియల్ 2016 నుండి 6 మే 2016 వరకూ)**

ఈ మాసంలో ధనాదాయం బాగుండును. వాహనముల విషయంలో జాగ్రత్త అవసరం. స్పెక్యులేషన్ లాభించదు. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు బాధించు సూచన. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. అనవసరమైన విషయాలలో మీ సమయాన్ని, శక్తిని వృధా చేసుకొందురు. మీకు ఇష్టం లేని ప్రాంతాలలో కొద్దికాలం నివసించవలసి రావచ్చును.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రంలో జన్మించిన వారికి ఏప్రియల్ 24, మే 5 మంచి రోజులు కావు. రోహిణీ నక్షత్రీకులకు ఏప్రియల్ 8, 17, 27 తేదీలు మంచి రోజులు కావు. మృగశిరా నక్షత్రీకులకు ఏప్రియల్ 9, 16, 28 మే 5 తేదీలు మంచిరోజులు కావు.

**2. వైశాఖమాసం : (7 మే 2016 నుండి 5 జూన్ 2016 వరకూ)**

అన్ని వర్గముల వారికీ ఈ మాసం మంచి ఫలితములను కలిగించును. వ్యాపార రంగంలోని వారికి వ్యాపార విస్తరణ ఏర్పడును. ఈ మాసమంతయూ క్రియాశీలకంగా వ్యవహరించెదరు. నూతన విషయాలు అభ్యసించెదరు. కుటుంబ వాతావరణం అనుకూలంగానే ఉండును. కుటుంబంలో శుభకార్యం జరుగుసూచన.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు మే 21, 23, 30 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు మే 12, 14, 24 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు మే 13, 23, జూన్ 1 తేదీలు మంచివి కావు.


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com

దైవజ్ఞ శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి M.A., (Astrology) M.A., (Eng. Litt)

డా॥ పి. అరవింద్ M.A., (Astrology) గార్లచే గణించబడిన

ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం వారి 2016-2017

# " శ్రీ దుర్ముఖి నామ సం॥ర రాశి ఫలితాలు "



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)

మీకు ఉచితంగా అందిస్తున్న వారు

www.oursubhakaryam.com



**3. జ్యేష్ఠమాసం : (6 జూన్ 2016 నుండి 4 జూలై 2016 వరకూ)**

ఈ మాసంలో ధనాదాయమును మించిన వ్యయము ఏర్పడును. ఊహా జనిత ప్రపంచం నుండి బయటపడవలెను. ఆకస్మిక ప్రయాణములు చేయుదురు. మీ కంటే పైస్థాయి వ్యక్తులతో పరిచయాలు ఏర్పడును. విద్యార్థులకు తీవ్ర మానసిక ఆందోళన ఏర్పడును. ఆధ్యాత్మికత వైపు ఆకర్షించబడుదురు.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు జూన్ 17, 19, 28 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు జూన్ 8, 10, 18, 20 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు జూన్ 11, 19, 22, 28, జూలై 3 తేదీలు మంచివి కావు.

**4. ఆషాఢమాసం : (5 జూలై 2016 నుండి 2 ఆగష్టు 2016 వరకూ)**

ఈ మాసంలో మిశ్రమ ఫలితములు ఏర్పడును. ధనాదాయం బాగున్నప్పటికీ ఋణములు చేసి కొన్ని సౌకర్యములను ఏర్పరచుకొను సూచన. దూరప్రాంత సందర్శణ లేదా నివాసం కొరకు సంబంధించిన శుభవార్త వినుదురు. బంధు వర్గ సహకారంతో మీ ప్రయత్నాలు విజయవంతమగును. స్త్రీ సంబంధ విషయాలలో జాగ్రత్త అవసరం. సంతానం వలన చక్కటి సౌఖ్యతను పొందెదరు.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు జూలై 5, 7, 14 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు జూలై 8, 15, 25, 27 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు జూలై 7, 9, 27, ఆగష్టు 2 తేదీలు మంచివి కావు.

**5. శ్రావణమాసం : (3 ఆగష్టు 2016 నుండి 1 సెప్టెంబరు 2016 వరకూ)**

అన్ని విధములా ఈ మాసం శుభ ఫలితములను కలిగించును. అవివాహితుల వివాహ ప్రయత్నములు, సంతానం కొరకు నూతన దంపతుల ప్రయత్నములు చక్కటి ఫలితములు కలిగించును. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ప్రయత్నములకు కాలం కలిసివచ్చును. ధనవ్యయం అధికంగా ఉన్నప్పటికీ మీ ధనాదాయమును మించదు. కుటుంబ సంక్షేమం కొరకు మీరు చేసే ఆలోచనలు లాభిస్తాయి. వారసత్వ విషయాలలోని తగవులు తొలగిపోవును.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు ఆగష్టు 3, 11, 22 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు ఆగష్టు 5, 12, 14, 21 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు ఆగష్టు 13, 15, 22, 24 తేదీలు మంచివి కావు.

**6. భాద్రపదమాసం : (2 సెప్టెంబరు 2016 నుండి 30 సెప్టెంబరు వరకూ)**

చక్కటి కుటుంబ వాతావరణము, మిత్రుల సహకారము వలన ఈ మాసములో సఖ్యత ఏర్పడును. మిత్రులతో కలిసి వినోదయాత్రలు చేయుదురు. ఉద్యోగ రంగంలోని వారికి పదోన్నతి ఏర్పడును. భాతృవర్గంతో ఏర్పడే చిన్న చిన్న తగవుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ మాసములో ఋణములు తీసుకొనుట మంచిది కాదు.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు సెప్టెంబరు 6, 9, 18 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు సెప్టెంబరు 8, 10, 18, 20 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు సెప్టెంబరు 2, 9, 11, 18 తేదీలు మంచివి కావు.

**7. ఆశ్వీయుజ మాసం : (1 అక్టోబరు 2016 నుండి 30 అక్టోబరు వరకూ)**

ఈ మాసంలో వ్యాపార రంగంలోని వారికి చక్కటి ఫలితములు ఏర్పడును. వ్యాపారముల కొరకు ప్రయాణములు ఏర్పడును. దీర్ఘకాలంగా ఉండిన ఆర్థిక ఋణముల నుండి ఉపశమనం లభించును. అవివాహితుల వివాహ ప్రయత్నములు ఫలించును. ఉద్యోగ జీవనంలోని వారికి కొద్దిపాటి ఉద్యోగ స్థిరత్వ సమస్యలు ఎదురగును. ధనాదాయం సామాన్యం.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు అక్టోబరు 4, 7, 16 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు అక్టోబరు 6, 8, 14, 17 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు అక్టోబరు 7, 9, 24, 26 తేదీలు మంచివి కావు.

C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com


శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A. (Astrology) M.A. (Eng. Litt)


డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



**8. కార్తీక మాసం : (31 అక్టోబరు 2016 నుండి 29 నవంబరు 2016 వరకూ)**

ఆర్థిక వ్యయం అధికమగును. చేతిపై ధనవ్యయం అధికంగా ఏర్పడును. సులువుగా ధనమును కోల్పోవుదురు. స్పెక్యులేషన్, బెట్టింగ్, లాటరీలకు ఇది మంచి సమయం కాదు. ఆరోగ్య పరంగానూ ఇది మంచి సమయం కాదు. ఉపయోగించెడి మాటల యందు జాగ్రత్త అసవరం. ప్రయాణములకు దూరంగా ఉండుట మంచిది. తాంత్రిక విద్యలందు ఆసక్తి ఏర్పడుటకు అవకాశం కలదు.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు నవంబరు 10, 12 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు నవంబరు 2, 4, 11, 13 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు నవంబరు 5, 12, 20 తేదీలు మంచివి కావు.

**9. మార్గశిర మాసం : (30 నవంబరు 2016 నుండి 29 డిశెంబరు 2016 వరకూ)**

ఈ మాసం మిశ్రమ ఫలితములను ఏర్పరచును. నిత్య జీవనంలో అత్యుత్సాహం ప్రదర్శించకండి. అనుకొన్న విధంగా ఫలితాలు ఏర్పడవు. మాసాంతంలో వాహన ప్రమాదం ఏర్పడు సూచన. కుటుంబ సమస్యలు, సంతాన నడవడిక, పితృవర్గీయులతో విభేదాలు, మానసికంగా వ్యధను ఏర్పరచును. ఆదాయం సామాన్యంగా ఉండును. పరదేశ ప్రయాణాలు వాయిదా వేసుకొనుట మంచిది.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు డిశెంబరు 9, 18, 25 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు డిశెంబరు 1, 8, 10, 27 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు నవంబరు 30, డిశెంబరు 2, 9, 11, 29 తేదీలు మంచివి కావు.

**10. పుష్య మాసం : (30 డిశెంబరు 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

ఈ మాసం కూడా మిశ్రమ ఫలితములను ఏర్పరచును. కాని ఉద్యోగ జీవనంలో మీ హోదా పెరుగును. చేపట్టిన పనులు వాయిదాలు పడిననూ విడిచిపెట్టకండి. మీ కుటుంబ అవసరాలు పెరుగును. భాతృవర్గమునకు మీ సహాయం అవసరమగును. గర్వం ప్రదర్శించుట వలన అపవాదులకు గురి అగుదురు. ధనాదాయం సామాన్యంగా ఉండును.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు జనవరి 14, 22, 24 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు జనవరి 5, 7, 13 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు జనవరి 6, 8, 16, 26 తేదీలు మంచివి కావు.

**11. మాఘ మాసం : (29 జనవరి 2017 నుండి 26 ఫిబ్రవరి 2017 వరకూ)**

అన్ని రంగముల వారికీ ఈ మాసం మంచి ఫలితములను కలిగించును. వ్యాపార అభివృద్ధి, ఉద్యోగ జీవనంలో కోరిన మార్పులు, సామాజికంగా పేరు పెరుగును. ఆదాయం పెరుగును. అన్ని విధములా గౌరవ ప్రదమైన జీవనం ఏర్పడును. ఇంటి అలంకరణ కొరకు వ్యయం చేయుదురు. మాస మధ్యమున గృహ విషయములకై ప్రయాణములు ఏర్పడు సూచన.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు ఫిబ్రవరి 10, 18, 20 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు ఫిబ్రవరి 9, 11, 21 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు జనవరి 31, ఫిబ్రవరి 2, 11, 24 తేదీలు మంచివి కావు.

**12. ఫాల్గుణ మాసం : (27 ఫిబ్రవరి 2017 నుండి 28 మార్చి 2017 వరకూ)**

ఈ మాసంలో ఆరోగ్య సమస్యలు బాధించును. ధనవ్యయం అపరిమితంగా ఏర్పడు సూచన. నూతన కార్యములు ఆరంభించునపుడు అతి జాగ్రత్త అవసరం. కుటుంబ సభ్యుల నడవడిక ఆందోళన కలిగించును. కొత్త ఆలోచనలు కార్యరూపం దాల్చుటలో ఆటంకములు ఏర్పడును. మానసికంగా భయాందోళనలు అధికమగును.

ఈ మాసంలో కృత్తికా నక్షత్రీకులకు మార్చి 2, 8, 10, 19 తేదీలు మంచివి కావు. రోహిణీ నక్షత్రీకులకు మార్చి 4, 13, 22 తేదీలు మంచివి కావు. మృగశిరా నక్షత్రీకులకు మార్చి 3,10, 12, 26 తేదీలు మంచివి కావు.

**శుభం**

C Copy rights reserved with www.oursubhakaryam.com
We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com